



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం 11-02-2024 | సంపుటి : 06 | సంచిక : 155 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## ఏపీ సెట్-2024 నోటిఫికేషన్ విడుదల

**14 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు**
**మార్చి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ**
**ఏప్రిల్ 28న పరీక్ష నిర్వహణ**




అమరావతి,ఫిబ్రవరి10 ( విభారె) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ సెట్)-2024 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ఏడాది కూడా ఆంధ్రా యూనివర్సిటీ సెట్ పరీక్షను నిర్వహిస్తోంది. రాష్ట్రం లోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ పోస్టులకు అర్హత సాధించేందుకు ప్రతీయేట రాష్ట్ర ప్రభుత్వం ఏపీ సెట్ నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష నిర్వహ ణ బాధ్యతలు ఆంధ్రా యూనివర్సిటీ చూస్తోంది. జనరల్ స్టడీస్‌తోపాటు 30 సబ్జెక్టుల్లోఏపీసెట్‌పరీక్ష నిర్వహిస్తారు. సంబంధిత సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణత పొందిన వారు ఈ పరీక్ష రాసేందుకు అర్హులు. గరిష్ఠ వయోపరిమితి అంటూ ఏమీ ఉండదు. పేపర్1పరీక్షజనరల్ పేపర్‌కి ఉంటుంది. టీచింగ్ అండ్ రిసెర్చ్ ఆప్టిట్యూడ్ అంశాల నుంచి ఈ పేపర్‌లో ప్రశ్నలు అడుగుతారు. పేపర్ 2 పరీక్ష సంబంధిత స్పెషలైజేషన్‌లో ఉంటుంది. ఆంత్రోపాలజీ, హిస్టరీ, కెమికల్ సైన్సెస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, ఎర్త్- అట్మాస్పియరిక్- ఓషన్ అండ్ ప్లానెటరీ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, జాగ్రఫీ, హిందీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్, లా, లైఫ్ సైన్సెస్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, మేనేజ్‌మెంట్, మ్యాథమెటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సంస్కృతం, సోషియాలజీ, సోషల్ వర్క్, తెలుగు, ఉర్దూ, విజువల్ ఆర్ట్స్.. ఇలా మొత్తం 30 సబ్జెక్టులకు పరీక్ష ఉంటుంది. పరీక్షకు రెండు పేపర్లు ఉంటాయి.

## మా పాలనలో ప్రజల్లో విశ్వాసం పెరిగింది: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ ఫిబ్రవరి 10( విభారె) : తమ పాలనలో దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు 17వ లోక్‌సభ చివరిరోజు సమావేశాల్లో ప్రధాని మాట్లాడారు.గత ఐదేళ్లలో అద్భుతమైన మార్పులు ఆవిష్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. దేశాన్ని తామెప్పుడూ వెనకడుగు వేయనివ్వలేదన్నారు. 17వ లోక్‌సభను దేశం తప్పకుండా ఆశీర్వదిస్తుందన్నారు.'ఎన్నో ఏళ్ల కల అయిన కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. మార్గదర్శకంగా సెంగోల్‌ను స్థాపించుకున్నాం. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. జీ20 సమావేశాన్ని నిర్వహించడం వల్ల భారత్ ప్రతిష్ట పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మార్పు కనిపిస్తోంది. పేపర్‌లెస్ పార్లమెంట్, డిజిటలైజేషన్ సభ్యులకు ఎంతగానో? ఉపయోగపడుతుంది. పార్లమెంట్‌కు హాజరయ్యే సభ్యుల సంఖ్య పెరిగింది.ఈ ఐదేళ్లలో పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. రీ ఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం. మార్పు దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. గత పదేళ్లలో దేశంలో ఉత్పాదకత పెరిగింది. ఈ టర్మ్‌లో పార్లమెంట్ సమావేశాల్లో చేసిన అనేక సంస్కరణలు గేమ్ చేంజర్లుగా మారాయి. ఉగ్రవాద నిర్మూళనకు తీసుకున్న చర్యల వల్ల కాశ్మీర్‌లో శాంతి పెరిగింది. ఆర్టికల్ 370 తొలగింపుతో రాజ్యాంగ నిర్మాతల ఆత్మకు శాంతి చేకూరింది.మహిళల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు నారీశక్తి వందన్ చట్టం తెచ్చాం. ట్రిపుల్ తలాక్‌ను నిషేధించి ముస్లిం మహిళల హక్కులను కాపాడాం. మేం చేసిన పనులు చూసి ముస్లిం ఆడబిడ్డలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. మరో పాతికేళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుంది. వికసిత్ భారత్ ఫలాలు మన భావితరాలకు అందుతాయి. రాబోయే 25 ఏళ్లు భారత్‌కు ఎంతో కీలకం.ప్రశ్న ప్రతాల లీకేజీ యువత పాలిట శాపంగా మారింది. యువతకు అన్యాయం జరగకుండా గొప్ప నిర్ణయం తీసుకున్నాం. పేపర్ లీకేజీకి పాల్పడిన వారికి కఠిన శిక్షలు పడేలా చట్టం తెచ్చాం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కఠిన చట్టాలను 17వ లోక్ సభ ఆమోదించింది. డిజిటల్ డేటా ప్రొటెక్షన్ చట్టం భావితరాలకు ఎంతో ఉపయోగపడుతుంది. అంతరిక్ష రంగంలో మనదేశ సత్తా చాటాం. ఆర్థిక సంస్కరణల ప్రక్రియలో ఎంపీలంతా పాలుపంచుకున్నారు' అని ప్రధాని మోదీ తెలిపారు.

## 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2,75,891 కోట్లు



తెలంగాణ అసెంబ్లీలో 'ఓట్ ఆన్ అకౌంట్' బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క..

తెలంగాణ అసెంబ్లీలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శనివారం రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్?ను ప్రవేశపెట్టారు.రూ. 2లక్షల 75వేల 891 కోట్లతో రాష్ట్ర బడ్జెట్?ను రూపొందించినట్లు తెలిపారు. మూలధన వ్యయం రూ. 29,669కోట్లు కాగా రెవెన్యూ వ్యయం రూ. 2,01,178 కోట్లుగా వెల్లడించారు. ద్రవ్యలోటు రూ.33,786 కోట్లు ఉండగా.. రెవెన్యూఖాతాలో మిగులు రూ.9,031 కోట్లు ఉన్నట్లు ప్రకటించారు. మూలధన వ్యయం రూ.24,178 కోట్లు ఉన్నట్లు తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను సవరించిన అంచనాలు రూ.2,24, 625 కోట్లుగా పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులున్నా ఆరు గ్యారెంటీలకు పెద్దపీట వేశామన్నారు. నిస్సహాయులకు సాయం చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. మార్పును కోరుతూ తెలంగాణ సమాజంలో స్వేచ్ఛ వచ్చిందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎన్నికల్లో చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామన్నారు. సామాజిక న్యాయం చేసి చూపిస్తామన్నారు. ప్రజాల కాంక్షలను నెరవేర్చి చూపిస్తామన్నారు. ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10లక్షలకు పెంచామన్నారు. అర్హులైన అందరికీ ఆరు గ్యారెంటీలు అందుతాయన్నారు.

2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూ. 2,75,891కోట్లు
ఆరు గ్యారెంటీల కోసం రూ. 53,196 కోట్లు అంచనా

పరిశ్రమల శాఖ రూ. 2,543 కోట్లు
ఐటి శాఖకు రూ. 7,74కోట్లు.
పంచాయతీ రాజ్ రూ. 40,080 కోట్లు
పురపాలక శాఖకు రూ. 11,692 కోట్లు
మూసీ రివర్ ఫ్రాంట్ కు వెయ్యి కోట్లు
వ్యవసాయ శాఖ రూ. 19,746 కోట్లు
ఎస్సి, ఎస్టీ గురుకుల భవన నిర్మాణాల కోసం రూ. 1,250కోట్లు
ఎస్సి సంక్షేమం రూ. 21, 874 కోట్లు
ఎస్టీ సంక్షేమం రూ. 13,013 కోట్లు
మైనార్టీ సంక్షేమం రూ. 2,262 కోట్లు
బీసీ సంక్షేమం, బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ. 1,546 కోట్లు.
బీసీ సంక్షేమం రూ. 8 వేల కోట్లు
విద్యా రంగానికి రూ. 21,389కోట్లు.
తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ. 5,00 కోట్లు.
యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ. 5,00 కోట్లు
వైద్య రంగానికి రూ. 11,500 కోట్లు
విద్యుత్ ? గృహ జ్యోతికి రూ. 2,418కోట్లు.
విద్యుత్ సంస్థలకు రూ. 1,6825 కోట్లు.
గృహ నిర్మాణానికి రూ. 7,740 కోట్లు.
నీటి పారుదల శాఖకు రూ. 28,024 కోట్లు

## సోమవారానికి అసెంబ్లీ వాయిదా



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారానికి వాయిదా పడ్డాయి. అసెంబ్లీలో బడ్జెట్ ను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, శాసనమండలిలో మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశపెట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూ. 2,75,891.ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పారు. కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులు నిర్మించే విధానం రాష్ట్రానికి శాపంగా మారిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. రూ. లక్షల కోట్ల ఖర్చుతో అవినీతి ఎంతో తేల్చాల్సి ఉందన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచాణ జరిపిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. నంది అవార్డును గద్దర్ అవార్డు పేరుతో చిత్ర, టీవీ కళాకారులకు అందజేస్తామన్నారు. ప్రజాయుద్ధనౌక గద్దరన్నకు మేమిచ్చే నివాళి ఇది అని డిప్యూటీ సిఎం పేర్కొన్నారు.




విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఎన్నికల సన్నద్ధతపై అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాక్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

## గంగపుత్రులపై పెద్ద మనస్సు చాటుకున్న సీఎం జగన్

కాకినాడ:( విభారె) గంగపుత్రులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి తన పెద్ద మనస్సు చాటుకున్నారు. గత డిసెంబర్ 1న భైరవపాలెం వద్ద నడి సముద్రంలో బోటు దగ్ధమవ్వగా, బోటులో చిక్కుకున్న ఆరుగురు మత్స్య కారులను కోస్ట్ గార్డ్ బృందం రక్షించింది. ఈ విషయాన్ని సీఎం జగన్ దృష్టికి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తీసుకెళ్లారు. వెంటనే



స్పందించిన సీఎం జగన్.. బోటు యజమాని కాటాడి రామకృష్ణ పరమహంసకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించారు.

## ఎన్నికలకు ముందే సీఏఏ అమలు చేస్తాం: అమిత్ షా



న్యూఢిల్లీ ఫిబ్రవరి 10 ( విభారె) పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)ను ఈ ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందే అమలు చేస్తామని కేంద్రం హోం మంత్రి అమిత్ షా తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు."ముస్లిం సోదరులను తప్పుదారి పట్టిస్తున్నారు. సీఏఏకు వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారు. సీఏఏ పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హింసను ఎదుర్కొని భారతదేశానికి వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడానికి మాత్రమే ఉద్దేశించబడింది. ఇది ఎవరి భారత పౌరసత్వాన్ని లాక్కోవడానికి కాదు." అని ఈటీ నౌ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో అమిత్ షా మాట్లాడారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఎలాంటి సస్పెన్స్ లేదని, మళ్లీ ప్రతిపక్ష బెంచీలపై కూర్చోవాల్సి వస్తుందని కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా గ్రహించినట్లు పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేశాం.. కాబట్టి దేశ ప్రజలు బీజేపీని అశీర్వదిస్తారని అన్నారు.జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డి), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి), మరికొన్ని ప్రాంతీయ పార్టీలు ఎన్డీయేలో చేరే అవకాశం ఉందా? అనే ప్రశ్నకు.. కుటుంబ నియంత్రణకు పరిధి ఉంది.. కానీ రాజకీయాల్లో కాదు.

## ఏపీ భవన్‌లో యాత్ర 2 సినిమా ప్రదర్శన.. వీక్షించిన ఎంపీ గురుమూర్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10 (( విభారె), ): దేశ రాజధాని నగరం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో శనివారం యాత్ర-2 సినిమా ప్రదర్శించారు. వైఎస్ఆర్‌సీపీ ఎంపీ గురు మూర్తి, వైఎస్ఆర్ అభిమానులు, ప్రేక్షకులు సినిమాను వీక్షించారు.సినిమా ఆసాంతం ప్రేక్షకులు భావోద్వేగానికి లోనయ్యారు. అభిమానులు జై జగన్ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రజల కోసం సీఎం జగన్ సంక్షేమ యాత్ర ఇలాగే కొనసాగుతుందన్నారు. ఆయన పాదయాత్రలో నడిచే అవకాశం రావడం నా అదృష్టం అని చెప్పారు. జ్వరంతో బాధపడుతున్నా యాత్ర ఆపకుండా నడిచిన నాయకుడని కొనియాడారు. నవరత్నాల పాలనతో ప్రజలకు మేలు చేస్తున్న వైఎస్ జగన్‌ను ప్రజలు మళ్లీ ఆశీర్వదిస్తారన్నారు.



# సంపాదకీయం

ఆదివారం 11-02-2024

## నిన్న పటేల్.. ఇప్పుడు పీవీ...

రాజకీయాలు చిత్రంగా ఉంటాయి. ఎటువైపు నుంచి ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో కూడా చెప్పడం కష్టం. వ్యూహాలు.. ప్రతివ్యూహాలకు తోడు.. నాయకుల ఎత్తుగడలు రాజకీయాలను మరింత రసవత్తరంగా మారుస్తాయి. దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు ఇలాంటి పరిణామాలే ఎదురవుతున్నాయి. తమ వారిగా.. తమ పార్టీ నాయకులుగా.. తమ నేతలుగా ఈ దేశానికి సేవ చేసిన వారికి పొరుగు పార్టీ, కరడు గట్టిన ప్రత్యర్థి పార్టీ బీజేపీ ప్రాధాన్యం ఇవ్వడం.. వారికి ఎనలేని గుర్తింపు తీసుకురావడం.. కాంగ్రెస్ పార్టీ(అచేతన వ్యవహార శైలికి నిదర్శనమని చెప్పాలో.. లేక.. కాంగ్రెస్ పార్టీ వదులుకున్న 'రత్నా'లను వడిసిపట్టుకున్నారని.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ క్రెడిట్ ఇవ్వాలో ప్రజలు నిర్ణయిస్తారు. కానీ, కాంగ్రెస్ పార్టీకి ఈ పరిణామాలు.. కొరుకుపడవు.. మింగుడు పడవు. కీలకమైన ఎన్నికల సమయంలో ఆ పార్టీని ఎంతగా ఇరుకున పెట్టాలో అంతగానూ ప్రధాని మోదీ ఇరుకున పెట్టేస్తున్నారనే చెప్పాలి. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీలో ఎంతో మంది నాయకులు ఉన్నారు. నెహ్రూ నుంచి ఇందిరమ్మ దాకా.. తర్వాత రాజీవ్ వరకు ఎంతో మంది ఆ పార్టీకి వీరవిధేయులుగా సేవలందించారు. వారిలో ఎందరు గుర్తింపు పొందారంటే.. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో మాట్లాడుతూ.. "ఆ పార్టీకి కేవలం తమ కుటుంబమే కనిపించింది" అన్నట్టుగానే చెప్పాల్సి ఉంటుంది. ఇదే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి పెను ప్రమాదంగా మారింది. ఈ దేశానికి అనర్ఘ రత్నాలుగా సేవలందించిన అనేక మందిని ఆ పార్టీ దూరం చేసుకోగా.. బీజేపీ తెలివిగా.. ఒడిసి పట్టుకుంది. ఎన్నికల్లో ఓట్లు దూసుకుంటోంది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణలు.. ఒకరు.. ఉక్కుమనిషి.. సర్దార్ వల్లభాయ్ పటేల్ కాగా, రెండో వారు.. తాజాగా భారతరత్న కు ఎంపికైన ధీశాలి.. సంస్కరణల పితామహుడు.. తెలుగువారు.. స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు.సహజంగాఏ దేశ రాజకీయాలు చూసినా.. ప్రత్యర్థి పార్టీకి చెందిన నాయకులను ఇటువైపు పార్టీలో ఎవరూ ప్రశంసించరు. ఏ పార్టీ కూడా వారిని తలుచుకునే అవకాశం ఇవ్వదు. కానీ, కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోదీ కొలువుదీరిన తర్వాత.. వ్యూహం మారిపోయింది. ప్రత్యర్తి పక్షంలోనూ తమకు కలిసివస్తారని.. తమ కు మేలు చేస్తారని భావించిన నాయకులను ఓన్ చేసుకునే సంప్రదాయానికి తెరదీశారు. పైకి.. వారిని గుర్తించినట్టు ఉంటుంది.. అంతర్గతంగా.. తమ రాజకీయాలు పారినట్టు కూడా ఉంటుంది. ఉభయ కుశలోపరి రాజకీయం అంటే ఇదే! ఇదే వ్యూహానికి మోదీ ప్రభుత్వం 2015లో తీసిన తెరవెనుకు నిలువెత్తు శిల్పంగా కనిపించిన మనిషి.. భారత పూర్వ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్. ఈయనను ఓన్ చేసుకోవడంలో మోదీని మించిన నాయకుడు కానీ.. బీజేపీని మించిన పార్టీ కానీ.. కనిపించలేదు. దేశంలో తొలిసారి.. పటేల్ నిలువెత్తు విగ్రహాన్ని నిర్మించారు. ప్రపంచంలోనే అతి పెద్ద కట్టడంగా ఇది పేరు తెచ్చుకుంది. అయితే.. వాస్తవానికి.. ఈయన పనిచేసింది.. తన జీవిత కాలం తపించింది.. పదవులు పొందింది కూడా.. కాంగ్రెస్‌లోనే కావడం విశేషం. బలమైన సామాజిక వర్గంతోపాటు.. దేశం మొత్తాన్నీ ప్రభావితం చేయగల నాయకుడిగా పేరొందిన ఉక్కు మనిషి.. పటేల్‌ను కాంగ్రెస్ వదిలేసుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే.. అలాంటినాయకుడిని ఒడిసిపట్టుకోవడంలో ప్రధాని నరేంద్ర మోదీ సక్సెస్ అయ్యారు. గుజరాత్‌కు చెందిన పటేల్‌కు అగ్రతాంబూలం ఇస్తూ.. తొలి ఐదేళ్ల పాలనలో ఆయన పేరు తలవని రోజు.. ఆయన గురించి చెప్పని రోజు లేదంటే అతిశయోక్తి కాదు. ఫలితంగా.. అంతో ఇంతో ఓటు బ్యాంకు ఉన్న గుజరాత్‌లో కాంగ్రెస్ తుడిచి పెట్టుకుపోయింది. దేశానికి సేవలందించిన అనేక మంది ప్రదానుల్లో పీవీ నరసింహారావు ఒకరు. అయితే.. ఆయన గద్దె నెక్కే సమయానికి బొటా బొటి మెజారిటీనే ఉంది. అలాంటి క్లిష్ట పరిస్తితికి తోడు.. ఆర్థిక సమస్యలు వెంటాడాయి. దీంతో సంస్కరణలకు పునాదులు వేసి.. ప్రైవేకీరణను, ప్రపంచీకరణను తెరమీదకి తెచ్చి.. దేశాన్ని సంస్కరణల పథంలో ముందుకు నడిపించారు. ఐదేళ్లు కూడా.. అనేక సమస్యలు వచ్చినా.. ఆయన వెన్ను చూపకుండా దేశానికి వెన్నుదన్నుగా నిలిచారు. అలాంటి నాయకుడిని కాంగ్రెస్ అప్పట్లోనే వదిలేసుకుంది. నిజమో కాదో.. తెలియదు కానీ.. పీవీ మరణించినప్పుడు.. ఆయన పార్థివ దేహాన్ని న్యూఢిల్లీలోని ఏఐసీసీ ఆఫీస్‌కు తెస్తామని అన్నా.. పార్టీ వద్దన్నదని.. ప్రచారంలో ఉంది. ఇక, ఆ తర్వాత. ఎప్పుడూ.. పీవీ మాట కాంగ్రెస్ నోట వినిపించలేదు. అలాంటి పీవీకి ఇప్పుడు భారతరత్న ఇవ్వడం ద్వారా.. పటేల్ మాదిరిగా.. పీవీని కూడా మోదీ సొంతం చేసుకున్నారనడంలో సందేహం లేదు. కాంగ్రెస్ ప్రధానిగా ఈ దేశాన్ని పాలించిన పీవీకి భారతరత్న ఇవ్వడం ద్వారా.. ఇప్పటికిప్పుడు తెలంగాణలో బీజేపీ పుంజుకుంటుందా.. లేదా.? అనేది పక్కన పెడితే.. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను ఎండగట్టేందుకు.. ఆ పార్టీ ఈ పదేళ్ల కాలంలో ఏమాత్రమైనా సంపాయించుకుని ఉన్న సింపతీ ఉంటే.. దానిని బదాబదలు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సహా కమలనాథులకు పెద్ద అవకాశం చేతికి చిక్కినట్టేనని భావించవ చ్చు. లేదంటే.. కాంగ్రెస్‌పై మరింత సానుభూతి పెరగకుండా.. కట్టడి చేసేందుకు ఇది అవకావం ఇచ్చేచాన్స్ ఉంది. ఎలా చూసుకున్నా.. కాంగ్రెస్ వదిలేసిందనే ప్రచారంలో ఉన్న నాయకులకు మోదీ పెద్దపీట వేశారంటేనే.. రాజకీయంగా ఆలోచించకుండా ఉంటారా? ఓటు బ్యాంకును దృష్టిలో పెట్టుకోకుండా ఉంటారా?!

# ఎన్నికల సన్నద్ధతకు ప్రణాళికలు సిద్ధం చేశాం



## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించిన జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 10-రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు నివేదించారు.శనివారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులుతో పాటు డిఆర్ఓ ఎ.పద్మజ, అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సమర్థవంత నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు నివేదించారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి మొదటి దఫా శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాలన్నింటిలో విద్యుత్, టాయిలెట్లు, మంచినీటి వసతి తదితర మౌళిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ త్వరలో సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస ప్రాథమిక సౌకర్యాలు, ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, రవాణా తదితర సౌకర్యాలు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లను సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ లన్నీ వెంటనే క్లియర్ చేయాలని ఈఆర్ఓలను ఆదేశించారు. వీడియో సర్వే లైన్, స్టాటికల్ సర్వే లైన్, ఎంసిసి తదితర టీం లన్ని బుధవారం లోగా పూర్తి చేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపుకు సంబంధించిన నివేదిక ప్రతిపాదనలు కలెక్టరేట్ కు పంపి ఆమోదం పొందిన తర్వాతనే జాబితాలో తొలగించాలని ఈఆర్వో, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు నియోజకవర్గాల ఈఆర్వోలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వైసిపీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత.

## టీడీపి, జనసేన రెండు జెండాల కలయికే రాష్ట్రభివృద్ధికి నాంది సినీ నటుడు పృద్వి రాజు





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 10-.రాష్టంలో 121 అసెంబ్లీ,21 ఎంపీ స్థానాలను టీడీపీ, జనసేన కూటమి గెలుచుకోబోతుందని సినీ నటుడు పృద్వి రాజ్ జోస్యం చెప్పారు.శనివారం నంద్యాల లో జరిగిన జనసేన కోసం మెగా ఫ్యాన్స్ కార్యక్రమం లో పాల్గొన్న పృద్వి రాజ్ మీడియాతో మాట్లాడుతూ పై విదంగా స్పందించారు.ఏపీలో ఏ జిల్లాకు వెళ్లిన గ్రామానికి వెళ్లిన నిశ్శబ్ద వాతావరణం, ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత ఉందని, వై నాట్ 175 అన్న సీఎం 17 కు వచ్చారని ప్రముఖ సినీ నటుడు పృద్వి రాజు అన్నారు.రెండు జెండాల కలయికే రాష్ట్రభివృద్ధికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు.వైసిపీలో ఒక్కడు పనికొచ్చేవారు లేరన్నారు. చంద్రబాబు నాయుడుకు బెయిల్ ఇవ్వగానే బయట 10 లక్షల మంది ప్రజలు బయట ఉన్నారన్నారు.సంబరాలు అంబటి రాంబాబు ఓ దరిద్రుడు, వాగటం, తిట్టడం తప్ప మంత్రిగా పనికి రాడు అనిల్ కుమార్ యాదవ్ పోలవరం గురించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు.ఏమి తెలుసు అనిల్ కుమార్ యాదవ్ కు,రెండు చోట్ల పవన్ ఓడిపోయాడని ప్రచారం చేస్తున్నారని, బీమవరం లో నైతికంగా పవనే కలిశారన్నారు. జగన్ రాష్టాభివృద్ధికి జగన్ పైసా ఖర్చు పెట్టాడు పిసినారి జగన్ అని అన్నారు. రైతులు చనిపోతే పవన్ కళ్యాణ్ సొంత డబ్బులు వారి కుటుంబాలకు ఇచ్చాడన్నారు. వైసిపీఅధికారంలోకి వస్తే అడవుల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి వస్తదని ప్రజలు గ్రామాల్లో అంటున్నారని పృద్వి రాజ్ అన్నారు. కాబట్టి జగన్ ప్రభుత్వాన్ని ఓడగొట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. రాంబాబు కు, రోజాకు సీట్లేదని వైసిపీపార్టీలోవాళ్ళపరిస్థితి ప్రశ్నర్ధకమన్నారు.

# బిజెపి బద్ర పార్టీనుంచి డిస్మిస్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 10- నంద్యాల పట్టణంలో అల్లాడి వీరభద్రుడు అలియాస్ బిజెపి భద్ర అసభ్యకరమైన పోస్టులు పెట్టడంతో బిజెపి పార్టీ డిస్మిస్ చేసిందని నంద్యాల ప్రధాన కార్యదర్శి మండ్ల గంగాధర్,నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.బీజేపీ బద్రకు బిజెపి పార్టీ కి ఎలాంటి సంబంధం లేదని శనివారం జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది నెలలుగా బిజెపి బద్రా రాజకీయ నాయకులు,న్యాయవాదులు,పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ,అసభ్యకరమైన పోస్టులు పెడుతూ పార్టీ కి డ్యామేజ్ చేస్తున్నాడని అన్నారు.ఇలాంటి పోస్టులు చేస్తున్న బద్రాకు మా భారతీయ జనతా పార్టీ కి ఎలాంటి సంబంధం లేదని ఎస్పీకి పిర్యాదు చేశామని అన్నారు.ప్రజలు,కార్యకర్తలు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కసెట్టి చంద్రశేఖర్, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద క్రీడాకారుడికి ఆర్థిక చేయూత....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 10 ఈనెల హైదరాబాద్ లో జరుగనున్న నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ లో హైజంప్, లాంగ్ జంప్ పోటీలకు నంద్యాల జిల్లా డోన్ మండలం కొచ్చేర్వు గ్రామానికి చెందిన 56ఏళ్ల నారాయణ స్వామి ఎంపిక అయ్యారు. నారాయణ స్వామి వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ గా కుటుంబాన్ని పోషిస్తూ స్ఫూర్తి సేవా సమితి సంస్థలో సభ్యుడిగా కొనసాగుతూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ వుంటారు. ఈనెల హైదరాబాద్ లో జరుగుతున్న నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ కి అండర్-60 విభాగంకి సెలెక్ట్ అవ్వగా ఆర్థిక కారణాల వలన పోలేకపోతున్నానని తెలుపగ స్పందించిన స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి దాతల సహకారంతో ఆరువేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించి అతడు పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ పంపించారు. ఈ ఆర్థిక సాయన్ని డోన్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా నారాయణ స్వామికి అందించారు. ఆరుపదుల వయసులో క్రీడల్లో అద్భుతంగా రాణిస్తున్న నారాయణ స్వామిని అభినందిస్తూ సీఐ కుడా కొంత ఆర్థిక సాయం అందించారు. ఎంతోమంది యువతకు నారాయణ స్వామి స్ఫూర్తిదాయకమని నేటి తరం యువత క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహిస్తున్న స్ఫూర్తి సేవా సమితి సభ్యులను, దాతలను సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు, రాము, ఉప్పర్లపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లు... మరో అధికారిపై వేటు..

విజయవాడ, ఫిబ్రవరి 10, దొంగ ఓట్ల వ్యవహారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ తీసుకుంది. దొంగ ఓట్ల వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను ఏమాత్రం ఉపేక్షించడం లేదు. ఉన్నతాధికారులను వరుసగా సస్పెండ్ చేస్తోంది. తాజాగా తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో...దొంగ ఓట్ల ఘటనలో మరో అధికారిపై ఎన్నికల సంఘం వేటు వేసింది. ప్రస్తుతం విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న చంద్రమౌళీశ్వర్ రెడ్డి ని ఎన్నికల సంఘం ఆదేశాలతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.చంద్రమౌళీశ్వర్ రెడ్డి తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నిక సమయంలో...నగరపాలక సంస్థ సహాయ కమిషనర్‌గా పనిచేశారు. ఆర్వో లాగిన్‌తో 35వేల ఓటరు కార్డులు డౌన్‌లోడ్ చేశారని ఆరోపణలు వచ్చాయి. ఎన్నికలు ముగిసిన కొంతకాలానికి చంద్రమౌళీశ్వర్ రెడ్డి విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. పక్కా ఆధారాలు సేకరించిన తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం చంద్రమౌళీశ్వర్ రెడ్డిపై వేటు వేసింది. ఇప్పటికే దొంగ ఓట్ల వ్యవహారంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా సస్పెండ్ చేసింది. విజయవాడ దాటి వెళ్లవద్దని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఓట్ల అక్రమాలపై విపక్షాల ఫిర్యాదులు పరిగణలోకి తీసుకొని ముసాయిదా జాబితాను సవరించామని ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు.

# ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు



మాట్లాడుతున్న అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి. అమీర్ బాషా

ఆళ్ళగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 10 విభారె న్యూస్ :- విద్యార్థిని విద్యార్థులు పాఠ్యాంశాలను ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ప్రైవేట్ పాఠశాల సంఘం నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ బాష అన్నారు. పట్టణ శివార్లలోని పాంపల్లి రోడ్డులో ఉన్న ఇండియన్ గ్లోబల్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపల్ దస్తగిరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సరస్వతీ పూజ కార్యక్రమంలో అమీర్ బాష మాట్లాడుతూ ఈరోజు పాఠ్యాంశాలను ఆరోజు చదివితే పరీక్షల సమయంలో విద్యార్థులు ఎక్కువ కష్టపడాల్సిన అవసరం ఉండదన్నారు. అలాగే విద్యార్థులు పాఠ్యాంశాలను తల్లిదండ్రుల ఒత్తిడితోనూ ఉపాధ్యాయ ఒత్తిడితో చదవకుండా తమ భవిష్యత్తు కోసం, భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరాలను ఆలోచనతో పాఠ్యాంశాలను ఇష్టపడే చదవాలన్నారు. అలా ఇష్టపడిన పాఠ్యాంశాలు మనసుకు హత్తుకొని బాగా గుర్తుంటాయన్నారు. అందువల్ల విద్యార్థిని విద్యార్థులు పాఠ్యాంశాలను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 8 మంది మాజీ సైనికులకు సన్మానం

### అభిరుచి మదు బిజెపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్.



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 10–దేశంలోనే ఆదర్శ గ్రామంగా గా పేరొందిన రైతన్నలు అభివృద్ధి చేసే వారు ఎవరో ఆలోచించాలని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు పల్లెకు పోదాం అనే కార్యక్రమం పాండురంగాపురం గ్రామంలో నిర్వహించారు.ముందుగా దేవాలయంలో పూజలు నిర్వహించారు.గ్రామం లో తిరిగి ఆదర్శ గ్రామానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు.దేశ రక్షణకోసం పని చేసిన 8 మంది మాజీ సైనికులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలలో మాట్లాడుతూ దూర ప్రాంతాలనుంచి వచ్చి ఇక్కడ స్థిరపడి కలిసికట్టుగా గ్రామ అభివృద్ధితో పాటు మంచి పంటలు పండించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.దేశవ్యాప్తంగా పాండు రంగాపురం గ్రామానికి,గ్రామ రైతులకు మంచి పేరుతో పాటు ఇక్కడి ప్రజలకు గుర్తింపు తెచ్చారని అన్నారు.ఫ్రీడమ్ ఫైటర్ యార్రబోలు సుబ్బారెడ్డి లాంటి ఎందరో స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావులను చూశామని అన్నారు.వ్యవసాయంలో మెళుకువలు పస్తి మంచి పంటలు పండించారు అన్నారు.దేశంలో రైతులు,దేశ రక్షణ,పేద ప్రజల కోసం నిరంతరం పలు పథకాలు కేటాయిస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమని గుర్తుచేశారు. బిజెపి పార్టీ నీ గెలిపించుకునే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని అన్నారు.ప్రపంచదేశాలు అన్ని భారత్ లా అభివృద్ధి చెందాలని చూస్తున్నాయని అన్నారు.500 ఏళ్లు ఎదురుచూస్తున్న అయోధ్యలో రామజన్మ మందిరం ఏర్పాటు చేసిన ఘనత బిజెపి కి దక్కుతుందని అన్నారు.ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ,సర్పంచ్ మాట్లాడుతూ అయోధ్యలో రామాలయం నిర్మించిన మోది కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేడా మురళీధర్,గురుబ్రహ్మ,రామకృష్ణా రెడ్డి,స్వాతి,గంగాధర్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాలినేనికి చెక్...




ఒంగోలు, ఫిబ్రవరి 10, మాజీ మంత్రి బాలినేని పయనమెటు? వైసీపీలో సర్దుకుపోవాల్సిందేనా? లేకుంటే ప్రత్యామ్నాయం చూసుకుంటారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. బాలినేనిని హై కమాండ్ అచేతనం చేసిందని ప్రచారం జరుగుతోంది. గత కొద్దిరోజులుగా నిత్య అసమ్మతి వాదిగా మారిన బాలినేని విషయంలో.. జగన్ ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు ప్రాధాన్యత ఇస్తున్నట్టే చేసి.. నిర్వీర్యం చేసేలా వ్యవహరించారని టాక్ నడుస్తోంది. ఒకప్పుడు ఒంటి చేత్తో ప్రకాశం రాజకీయాలు నడిపిన ఆయన.. ఇప్పుడు పార్టీలో సర్దుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటు ప్రత్యామ్నాయ అవకాశాలు లేక.. వేరే గత్యంతరం లేక.. ఆయన పార్టీలో కొనసాగే అనివార్య పరిస్థితులు కల్పించారని కూడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.వైసిపి ఆవిర్భవించిన తర్వాత మంత్రి పదవి ఉన్నా.. బాలినేని శ్రీనివాస్ రెడ్డి లెక్క చేయలేదు. జగన్ వెంట అడుగులు వేశారు. అందుకే 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ బాలినేని శ్రీనివాస్ రెడ్డికి తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. తన క్యాబినెట్లో అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. తొలి మూడు సంవత్సరాలు వీర విధేయుడుగా ఉన్న బాలినేని ఓ రేంజ్ లో రాజకీయాల నడిపారు. ఒంగోలు జిల్లాను తన కనుసన్నల్లోకి తెచ్చుకున్నారు. కానీ మంత్రివర్గ విస్తరణలో మాత్రం బాలినేనిని తొలగించారు. అదే జిల్లాకు చెందిన ఆదిమూలం సురేష్ ను కొనసాగించారు. అప్పటి నుంచి బాలినేని తీవ్ర మనస్తాపంతో ఉన్నారు. అయినదానికి, కాని దానికి అసంతృప్తి వ్యక్తం చేస్తూ జగన్ కు చికాకు తెచ్చి పెట్టారు. అప్పటినుంచి పక్కన పెట్టడం ప్రారంభించారు. ఒకవైపు బుజ్జగిస్తూనే.. మరోవైపు నిర్వీర్యం చేస్తూ వచ్చారు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రకాశం జిల్లాలో ఏకాకిని చేశారు.ఇప్పటికే బాలినేని జిల్లా పార్టీపై పట్టు కోల్పోయారు. వ్యూహాత్మకంగా నాయకత్వం ఆయనను డీగ్రేడ్ చేస్తూ వచ్చింది. ఇప్పుడు ఏకంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి జిల్లా బాధ్యతలు అప్పగించింది.

ఈ పరిణామాలతో బాలినేని మరింత ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో తన పెత్తనమే సాగాలనేది బాలినేని అభిమతం. అటు సీట్ల కేటాయింపులో సైతం తన ముద్ర ఉండాలని భావిస్తూ వచ్చారు. ఒంగోలులో పాతికవేల మందికి ఇళ్ల పట్టాలు అందజేస్తేనే పోటీ చేస్తానని ప్రకటించారు.

## ఫ్లెక్సీలు చింపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :– ఫిబ్రవరి 10 డోన్ పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ తెలుగుదేశంపార్టీ ఫ్లెక్సీలను చింపడంతో, చింపిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి టిడిపి నాయకులుతో డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సి.ఐ.గారికి పిర్యాదు చేశారు.విలేకర్లతో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ డోన్ పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ తెలుగుదేశంపార్టీ ఫ్లెక్సీలు చించడం , కొయ్యడం చేసిన వారిని పట్టుకొని వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో సి.ఐ.గారికి పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. గతంలో 23.01.2024 తేదిన ఫెక్సీ చింపినపుడు పిర్యాదు చేయడం జరిగిందని, ఇది రెండవసారి పిర్యాదు చేయడం





అని అన్నారు. ఫ్లెక్సీలు చించ్చినంత మాత్రాన ప్రజల గుండెలో ఉన్న నన్ను చేరపలేరని, ఇలాంటి తప్పుడు పనులకు పాల్పడిన వారు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

## పల్లెకుపోదాం ప్రతిగ్రామంలో బిజెపి జెండా

### వేల్పులగోపాల్ బిజెపి నాయకులు


విభారె న్యూస్ కర్నూలు మా ప్రతినిధి ఫిబ్రవరి 10–భారతీయ జనతా పార్టీ పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా కోడుమూరు అసెంబ్లీలో కోడుమూరు వర్కుర్ గ్రామలలో పాల్గొన్న బిజెపి కోడుమూరు అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పతకాల గురంచి వివరించారు. అనంతరం మన సంకల్పం వికసిత భారత్ కాలమాన పట్టికను క్యాలెండర్ ఇంటింటికి శ్యాప్ లకు తిరిగి ఇస్తూ శ్రీనరేంద్రమోడీ గారు ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు ఇస్తున్నటువంటి, ఉచిత బియ్యం, ఆయుష్మాన్ హెల్త్ కార్డు, ఉచిత గ్యాస్ కలెక్షన్, మహిళల ఆత్మగౌరవం కోసం ప్రధానమంత్రి తొలి సంతకం పెట్టినటువంటి మరుగుదొడ్ల నిర్మాణం,





రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి వస్తుందని, జీరో బ్యాంక్ అకౌంట్లో చేయించారని దాని ద్వారా ప్రభుత్వ నుంచి లబ్ధిదారులకు చేకూరే ఆర్థిక లాభాదేవిలు మొత్తం నేరుగా లబ్ధిదారులకే చెందుతుందని తెలియజేయడమైనది, పీఎం కిసాన్ యోజన ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి మూడు విడుదలవారీగా 6000 అందిస్తున్నాడని తెలియజేశాం, రైతులకు ఎరువుల మీద కూడా గతంలో ఎప్పుడూ లేనంత ఎక్కువ సబ్సిడీ అందిస్తున్నామని వారికి తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో వర్కుర్ కృష్ణ రామక్రిష్ణ నరేష్ మహేష్ క్రిష్ణ షణ్ముఖఆచారి అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక వర్గ లెక్కల్లో వైసీపీ



విజయవాడ, ఫిబ్రవరి 10, రాజ్యసభ అభ్యర్థుల విషయంలో అధికార వైసీపీ ఆచితూచి అడుగులు వేసిందా? ప్రాంతీయ సమీకరణాలను పరిగణలోకి తీసుకొని...అభ్యర్థులను ఎంపిక చేసింది. చివరి నిమిషంలో చిత్తూరు ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు ను తప్పించడం వెనుక ఉన్న కారణాలేంటి ? మేడా రఘునాథ్ రెడ్డిని చివరి నిమిషంలో తెరపైకి తీసుకురావడంలో వైసీపీ వ్యూహాత్మకంగా వ్యవహరించడంలో లెక్కలు ఉన్నాయి. రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజే...వైసీపీ మూడు రాజ్యసభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రాజంపేట ఎమ్మెల్యే సోదరుడు మేడా రఘునాథ్ రెడ్డి అభ్యర్థిత్వాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో వ్యూహాత్మకంగా అభ్యర్థులను ఖరారు చేసింది. పార్టీ ఆవిర్భావం నుంచి విశేష సేవలందించిన వైవీ సుబ్బారెడ్డికి రాజ్యసభ టిక్కెట్ ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే ఆయన్ను రాజ్యసభకు నామినేట్ చేసింది. వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డికి ఒంగోలు సీటు కేటాయిస్తారని ప్రచారం జరిగింది. రకరకాల సామాజిక సమీకరణాలు తెరపైకి రావడంతో విక్రాంత్ రెడ్డికి ఎంపీ టిక్కెట్ ఇవ్వలేకపోయింది వైసీపీ. దీంతో తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ గా పని చేసిన వైవీ సుబ్బారెడ్డిని రాజ్యసభకు పంపుతోంది. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఆయన్ను చివరి నిమిషంలో వ్యూహాత్మకంగా తప్పించేసింది. వైసీపీ హైకమాండ్ తన వ్యూహాన్ని మార్చి.. ఆరణి శ్రీనివాసులు స్థానంలో మేడా రఘునాథ రెడ్డి పేరును తెరపైకి తీసుకొచ్చింది. మేడా రఘునాథ రెడ్డి పేరు తెర మీదకు రావడంలో ఆసక్తికరమైన సమీకరణాలు ఉన్నట్లు చర్చ జరుగుతోంది. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తనయుడు ఉమ్మారెడ్డి వెంకట రమణకు గుంటూరు లోక్‌సభ స్థానం కేటాయించింది. ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తనయుడికి ఆరణి శ్రీనివాసులు వియ్యంకుడు. దీంతో అరణి శ్రీనివాసులును పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. బలిజ సామాజిక వర్గానికి చెందిన ఆరణి శ్రీనివాసులు కంటే.. ఉమ్మారెడ్డి తనయుడికి టిక్కెట్ ఇస్తే కాపు సామాజికవర్గం ఓట్లు పడతాయనే లెక్కలు వేసుకుంది. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డికి వైసీపీ అధిష్ఠానం టికెట్ నిరాకరించింది. ఆయన స్థానంలో అమర్ నాథ్ రెడ్డికి టికెట్ కేటాయించింది. మల్లిఖార్జున రెడ్డి కుటుంబం నుంచి రాజ్యసభకు పంపాలని సీఎం జగన్ నిర్ణయించారు. దీంతో మేడా రఘునాధ రెడ్డికి అవకాశం దక్కిందనేది ప్రచారం జరుగుతోంది. ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వరనే అంతా భావించారు. కానీ వారి అంచనాలను తలకిందులు చేస్తూ ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని.. మరొకరు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారిని సీఎం జగన్ ఎంపిక చేశారు. ఇప్పుడీ ఈక్వేషన్‌పై వైసీపీ వర్గాల్లోనే కాకుండా.. ఏపీ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. బీసీ సామాజిక వర్గం నుంచి ఆర్ కృష్ణయ్య, పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణరావు, బీదా మస్తాన్ రావులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో బీసీలకు రాజ్యసభలో పార్టీ వైపు నుంచి ప్రాతినిధ్యం ఉండడంతో...ఈ సారి ఆ సామాజిక వర్గాన్ని పరిగణలోకి తీసుకోలేదని సమాచారం. ఈ నేపథ్యంలోనే మేడా రఘునాధ రెడ్డికి అవకాశం దక్కిందనే చర్చ వైసీపీ వర్గాల్లో జరుగుతోంది.

## గంజాయి స్మగ్లర్లు ఎత్తులు పైఎత్తులు




తిరుపతి, ఫిబ్రవరి 10, గంజాయిఅక్రమ రవాణాకు స్మగ్లర్లు రకరకాల వేషాలు వేస్తున్నారు. సినిమాను తలపించే రీతిలో పోలీసుల ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. ఇటీవల విడుదలైన పుష్ప సినిమాలో ఎర్రచందనాన్ని పాలవ్యాన్ కిందపెట్టుకుని పైన పాలు కనిపించేలా పోలీసులకు కనికట్టు చేసిన తరహాలోనే గంజాయి తరలిస్తున్న ముఠా సభ్యులను మేడ్చల్ ఓఎస్ టీ పోలీసులు పట్టుకున్నారుగంజాయి అక్రమ రవాణాకు స్మగ్లర్లు రకరకాల వేషాలు వేస్తున్నారు. సినిమాను తలపించే రీతిలో పోలీసుల ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. ఇటీవల విడుదలైన పుష్ప సినిమాలో ఎర్రచందనాన్ని పాలవ్యాన్ కిందపెట్టుకుని పైన పాలు కనిపించేలా పోలీసులకు కనికట్టు చేసిన తరహాలోనే గంజాయి తరలిస్తున్న ముఠా సభ్యులను మేడ్చల్ ఓఎస్ టీ పోలీసులు పట్టుకున్నారుపోలీసులు ఎంత నిఘా ఉంచినా...విశాఖ మన్యం నుంచి గంజాయి సరఫరా అవుతూనే ఉంది. చెక్ పోస్టులు పెట్టి తనిఖీలు పెంచినా...చేరాల్సిన చోటకు చేరాల్సిన సమయంలో సరుకు వచ్చి చేరుతోంది. పోలీసుల కళ్లుగప్పి వివిధ నగరాలకు మాల్ తీసుకొచ్చేందుకు స్మగ్లర్లు రకరకాల ఎత్తులు వేస్తున్నారు. స్మగ్గర్ల పథకాలు చూసి పోలీసులే ఆశ్చర్యపోతున్నారు. సరిగ్గా అలాంటి అనుభవమే మేడ్చల్పోలీసులకు ఎదురైంది. డీజిల్ కారుకు సీఎన్జీ ట్యాంకు బిగించి అందులో గంజాయి రవాణా చేస్తున్న ముఠాను ఓఎస్ టీ పోలీసులు పట్టుకున్నారు...అల్లు అర్జున్ నటించిన పుష్ప చిత్రం చూశాం కదా....అందులో డీఎస్పీ గోవిందప్ప కంటపడకుండా ఎర్రచందనం దుంగలు చెక్ పోస్టు దాటించేందుకు మన పుష్పగాడు వేసిన ఎత్తులు సినిమాకే హైలెట్ గా నిలిచాయి. పాల ట్యాంకును సగానికి కత్తిరించి అందులో ఎర్రచందనం దుంగలు పేర్చి...పైన రేకుతో కప్పిపెట్ట మళ్లీ పైన పాలట్యాంకు యథావిధిగా ఉండేలా చేసి దుంగలు రవాణా చేస్తారు. సరిగ్గా ఇదే సూత్రాన్ని గంజాయి స్మగర్లు అవలంభించారు. పోలీసులు ఎన్ని విధాలుగా గంజాయి దాచిపెట్టిన కనిపెట్టేస్తుండటంతో ఇలాంటి పథకానికే శ్రీకారం చుట్టారు. డీజిల్ కారుకు వెనక సీఎన్ జీ ట్యాంకు బిగించారు. దాన్ని కారుకు అనుసంధానం చేసినట్లు వైర్లు, పైపులు మొత్తం సెట్ చేశారు. కారు డీజిల్ తోనే నడుస్తుంది. కానీ ఈ సీఎన్ జీ ట్యాంకు నిండా మొత్తం గంజాయితో నింపేశారు. పోలీసులు తనిఖీ చేసినా....లోపల గ్యాస్ ఉంటుందనుకుని దాని జోలికి వెళ్లరు. అదే ధైర్యంతో దర్జాగా మెయిన్ రోడ్డుమీదుగానే గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డారు...విశాఖ మన్యం నుంచి ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాకు కారులో గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను మేడ్చల్ పోలీసులు పట్టుకున్నారు. మేడ్చల్ వద్ద అనుమానాస్పదంగా వస్తున్న కారును ఓఎస్టీ పోలీసులు ఆపి తనిఖీ చేశారు. వారి వ్యవహారం తడబాటు చూసి పోలీసుల అనుమానం మరింత ఎక్కువైంది. కార్లను క్షుణ్ణంగా తనిఖీ చేయగా....అసలు విషయం బయటపడింది. సీఎన్జీ ట్యాంకులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 65 కిలోల గంజాయి, 2 కార్లు, 6 చరవాణిలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 40 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండుకు తరలించారు

## కర్నూలు పట్టణంలోని బంగారుపేటలోని నాటు సారా స్థావరాల పై విస్తృతంగా దాడులు...

- జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్.



విభారె న్యూస్ ఫిబ్రవరి 10 కర్నూలు (జిల్లా ప్రతినిధి).కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో భారీగా పట్టుబడిన నాటుసారా.రానున్న ఎన్నికల నేపథ్యంలో విస్తృతంగా దాడులు.జిల్లాలో ఎక్కడైనా నాటు సారా,మద్యం అక్రమ రవాణా జరుగుతుంటే ప్రజలు డయల్ 100 గాని, స్థానిక పోలీసులకు సమాచారం అందించండి. శనివారనీ జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ విజయ శేఖర్ ఆధ్వర్యంలో కర్నూలు రెండవ పట్టణ పోలీసులు కర్నూలు బంగారు పేటలో నాటు స్దావరాల పై పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ దాడుల్లో 19 వందల లీటర్ల నాటు సారా ఊట బెల్లం ను ధ్వంసం చేసి,250 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడులలో కర్నూలు టు టౌన్ సిఐ ఇంథియాజ్ భాషా,ఎస్సై లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ యాంటీ కరప్షన్ అండ్ ఆపరేషన్ కమిటీ ఆధ్వర్యంలో సెబ్ సిఐ,ఎస్ఐ కిసన్మానం...



విభారె న్యూస్ ఫిబ్రవరి 10 ఎమ్మిగనూరు.. ఎమ్మిగనూరు పట్టణంలో బదిలీపై వచ్చిన ఎస్ ఈ బి సిఐ భార్గవ్ రెడ్డి ని ఎస్ ఐ సత్య సర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా సభ్యులు ఈ సందర్భంగా స్టేట్ ప్రెసిడెంట్ ముల్ల ఇస్మాయిల్ మాట్లాడుతూ పట్టణంలో యువత గంజాయి మత్తు పదార్థాలు వాడకం విపరీతంగా పెరిగిపోయినాయి దీన్ని పూర్తిగా నివారించాల్సిందిగా సిఐని కోరడం జరిగింది. అందుకు సిఐ స్పందిస్తూ పట్టణంలోని ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజ్ లలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు చేద్దామని డ్రగ్స్ మహమ్మారిని ఈ పట్టణం నుండి అంతం చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ వసుంధరదేవి, ఎంపీజే రాష్ట్ర సెక్రెటరీ ఖదీర్ భాష జిల్లా సెక్రెటరీ పరశురాం, అన్సర్ భాష ,జహీర్, జి.ఐ.హెచ్.చాంద్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థాన అన్న ప్రసాద వితరణకు భక్తుల విరాళం..



విభారె న్యూస్ ఫిబ్రవరి 10 శ్రీశైలం..శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ప్రతినిత్యం భక్తులకు జరిగే అన్నప్రసాద వితరణకు గాను విరాళం గా రూ. 1,05,116/-లను శ్రీమతి గాజుల విజయ,ఏలూరు వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది. దేవాలయం వారు వీరికి స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేయించి శాలువాతో సత్కరించి స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. స్వామి అమ్మవార్ల చిత్రపటానికి కూడా అందజేశారు..

# యం.జి. కుటుంబం రాజకీయాలకు కొత్త కాదు.

**రాష్ట్రంలో రాజకీయాలు చెడిపోయాయి!**
**దబ్బులతో అధికారంలోకి వచ్చిన వైసీపీ నేతలు**
**మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి వెల్లడి!**



విభారె న్యూస్ ఫిబ్రవరి 10 ఎమ్మిగనూరు..చేనేతల పితామహుడు, పద్మశ్రీ మాచాని సోమప్ప కుటుంబం రాజకీయాలకు కొత్తేమీ కాదని, ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి యం.జి. కుటుంబానికి చెందిన నాల్గవ తరం డాక్టర్ మాచాని సోమనాథ్ రాజకీయ ప్రవేశం చేయడం సంతోషించదగ్గ విషయమని మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయం నందు టిడిపి నేతలతో కలిసి విలేకరులతో కాసేపు మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మాచాని సోమప్పతోపాటు, యం.యస్. శివన్న రాజకీయాలలోనీతి, నిజాయితీ,విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ.. ప్రజలకు నిస్వార్ధంగా సహాయ, సహకా రాలు అందించారని గుర్తు చేశారు.కోట్ల కుటుంబంతో ఎం.జి. కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేశారు. కర్నూలు జిల్లాలో రెండు రిజర్వుడు స్థానాలను మినహాయించి మిగిలిన 12 ఓపెన్ స్థానాలలో ఎవరైనా టికెట్ ఆశించవచ్చని, తప్పేమీ లేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.రాష్ట్రంలో రాజకీయాలు చెడిపోయాయని, ఎన్నికలు డబ్బు మయంగా మారిందని ఆవేదన చెందారు. ప్రజలు, నాయకులు డబ్బులు ఆశించరాదని, విలువలతో కూడిన నాణ్యత రాజకీయాలు రావాలని ఆశించారు. వైసీపీ నేతలు డబ్బులతో అధికారంలోకి వస్తున్నారనివారికిధనయజ్ఞం తప్ప జలయజ్ఞం తెలియదన్నారు. చంద్రబాబు సహకారంతో కర్నూలు జిల్లాలో నాలుగు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులైన వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం, ఎల్. ఎల్. సి. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులకు జీవోలు తీసుకువస్తే..! జగన్ అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో జగన్ పనైపోయిందని "సిద్ధం" పేరుతో.. సీఎం జగన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నప్పటికీ.. లోలోపల మాత్రం సందిగ్ధంలో పడ్డారన్నారు. ఎన్నికల యుద్ధానికి టిడిపి శ్రేణులు "సంసిద్ధం"గా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజకీయ పొత్తుల అనంతరం చంద్రబాబు అభ్యర్థులను ప్రకటిస్తారని మీడియాకు తెలిపారు.టిడిపి,జనసేన ల దోస్తీ విజయ ధంఢకా మ్రోగించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు డాక్టర్ మాచాని సోమనాథ్, ఆరవీటి సుధాకర్ శెట్టి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్కాపురం నాగిరెడ్డి, పెద్ద నేలటూరు పరమేశ్వర రెడ్డి, బనవాసి ఆదినారాయణ రెడ్డి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కురువ సాధికారిక కమిటీ సభ్యులు, అడ్వకేట్ కే.టి. మల్లికార్జున, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ బి. వెంకటేశ్వర రెడ్డి. మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, గోనెగండ్ల మండల టిడిపి నాయకులు టి. ప్రభాకర్ నాయుడు, అగ్రహారం పార్వతమ్మ,యూనుస్, గోనెగండ్ల మాజీ సర్పంచ్ రంగముని, అల్వాల సర్పంచ్ డాక్టర్ బాషా, రోజా ఆర్ట్స్ ఉసేని,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి వై సీ పీ అభ్యర్థి బుట్టా రేణుక కార్యాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి..



విభారె న్యూస్ ఫిబ్రవరి 10 ఎమ్మిగనూరు..10-02-2024 తేదీన ఎమ్మిగనూరులో వైఎస్సార్సీపీ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి బుట్ట రేణుక ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించారు.ముందుగా పార్టీ కార్యాలయం ముందు వైసిపి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు సీఎం జగనన్న ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థిగా పంపించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సహకారంతో ఎమ్మిగనూరులో వైసీపీకి అత్యధిక మెజారిటీతో గెలిచి జగనన్నకు కనుక అందిస్తామని తెలిపారు. ఈరోజు నుండి నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తామని చెప్పారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు ప్రతి కుటుంబానికి లబ్ధి జరిగాయని, మరలా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేపథకాలు అందించేందుకు వీలు ఉంటుందన్నారు. మరోమారు జగనన్న సీఎం అవడం ఖాయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నీలకంఠప్ప, నియోజకవర్గ నాయకులు, కౌన్సిలర్లు,ఇన్ చార్జులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల మండల పరిధిలో 6కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభం :ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 10-నంద్యాల నియోజకవర్గం నంద్యాల మండల పరిధిలోని కానాల, పాండురంగాపురం, మిట్నాల, శివరామాపురం గ్రామాల్లో 6కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను శనివారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. 2కోట్ల30లక్షలతో కానాల గ్రామం నుండి పాండురంగాపురం గ్రామం వెళ్లే దారిలో నూతన బ్రిడ్జి, 1కోటి25లక్షలతో మిట్నాల గ్రామం నుండి శివరాంపురం గ్రామం వరకు నిర్మించిన రోడ్డు, 2కోట్ల26 లక్షలతో మిట్నాల గ్రామంలో నిర్మించిన ఏపీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పీపీ మధుసూధన్రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైస్ ఎంపీపీ జనార్ధన్రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్రెడ్డి, వైసీపీ నాయకులు జగదీశ్వరరెడ్డి, తిరుపాల్రెడ్డి, పున్నారెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ వైసీపీ నాయకులు, డీఈఓ సుధాకర్రెడ్డి, ఎంఈఓ బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...నంద్యాల మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కనీవినీ ఎరుగని రీతిలో చేపట్టామన్నారు. మండల పరిదిలో ఒకే రోజు 6కోట్ల రూపా యల అభివృద్ధి పనులను ప్రారంభించడం ఎంతో గర్వంగాను సంతోషంగా ఉందన్నారు. సంక్షేమంతోపాటుగా అభివృద్ధి చేపడుతున్నామన్నారు. మంచి చేసిన ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని, రానున్న ఎన్నికలల్లో వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీని గెలిపించాలని కోరారు.. భవిషత్తులో మరింత అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## సస్పెండ్ అయిన హెల్త్ సెక్రటరీలను విధుల్లోకి తీసుకోవాలి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 10 - సస్పెండ్ అయిన హెల్త్ సెక్రటరీలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర హెల్త్ సెక్రటరీల అధ్యక్షులు జి. సంధ్యారాని పేర్కొన్నారు. శనివారం నాడు నంద్యాల జిల్లా గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సెక్రటరీ రాష్ట్ర అధ్యక్షులు జి. సంధ్యారాని మాట్లాడుతూ . ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామని తెలిపారు వివిధరకాల అప్స్ కు సంబంధించిన సమస్యల తో హెల్త్ సెక్రటరీలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు దీనిని తగ్గించాలని హెల్త్ సెక్రటరీలు తెలిపారు .గ్రేడ్3గాఉన్న హెల్త్ సెక్రటరీలను గ్రేడ్2గా ప్రమోషన్ ఛానల్ కల్పించవలసింది గా కోరారు . రాష్ట్రంలో 15 మంది హెల్త్ సెక్రటరీలు చిన్న చిన్న కారణాలతో సస్పెండ్ అయినారు వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు . ఈ సమావేశమునకు స్టేట్ లీడర్స్ జి సంధ్యారాణి , గురు స్వామి , సీఐటీయూ అనుబంధంగా నాగరాజు హాజరయ్యారు. నంద్యాల జిల్లా నుండి అధ్యక్షులు కార్యదర్శులు డబ్ల్యు గౌరీ, కే పద్మావతి కర్నూలు జిల్లా నుండి మహేశ్వరమ్మ పాల్గొన్నారు. కోశాధికారులు - సేగు వెంకటేశ్వరి రామతులసి ఉపాధ్యక్షులు సి.శశికళ, పి ఎన్ వి లక్ష్మి ,కవిత, సుధ , శ్రీదేవి, ఎం పద్మావతి, సహాయక కార్యదర్శిలు నాగేశ్వరి, వై అనిత, కె సుజాత, కమిటీ సభ్యులు సూర్యనారాయణమ్మ, పి సునీత, ఎం వెంకట లక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

## అధిష్టానం ఆదేశిస్తే పత్తికొండ నుండి పోటీ చేస్తా..




విభారె న్యూస్ ఫిబ్రవరి 10 కర్నూలు (జిల్లా ప్రతినిధి).. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గము నుండి పోటీ చేస్తానని బి చిన్న రామాంజనేయులు తెలియజేశారు. శనివారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్నభవన్ లో నియోజక వర్గ నాయకులతో కలిసి పార్టీ టికెట్ కోసం ధరఖాస్తును సమర్పించారు. ఈ సందర్భంగా చిన్న రామాంజనేయులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, కాంగ్రెస్ పార్టీ తోనే పేద,బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధితో పాటు పత్తికొండ నియోజక వర్గం అభివృద్ధి కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కోసం ముందుకు వస్తుందని,రాష్ట్ర ప్రజలు తమ కోసం తమ బిడ్డల భవిష్యత్తు కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీనీ ఆదరిస్తారనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సిసెల్ అధ్యక్షులు ఈ లాజరస్,నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిభకు ఆదరణ ఉంటుంది



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ఆళ్ళగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 10 విభారె న్యూస్ :- ప్రతిభకు ఆవరణ ఎప్పుడు ఉంటుందని నిరూపించారు పట్టణానికి చెందిన యువకులు. పట్టణానికి చెందిన మహబూబ్ బాషా అనే యువకుడు బాలకృష్ణ నటించిన భగవాన్ కేసరి సినిమాలోని ఇంట్రవెల్ సీన్ ను మిత్రులతో కలిసి చిత్రీకరించారు. దృశ్యాన్ని యూట్యూబ్లో అప్లోడ్ చేయగా ఒక రోజులోనే 1200 లైక్లు 12 వేల వ్యూస్ వచ్చాయి. దీంతో చిత్ర బృందం పట్టణంలో శనివారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రతిభ ఉంటే ఆదరణ ఎప్పటికీ ఉంటుందని తాము చిత్రీకరించిన ఈ సీన్ నిరూపించిందని వారు వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి షార్ట్ ఫిలిమ్స్ మరిన్ని తీసి ప్రేక్షకులు ఆదరణ చూరగొంటానని దర్శకుడు మహబూబ్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం చిన్న దస్తగిరి, ఇమ్రాన్, యం.యన్. భాష ,హాసన్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190